# ప్రభుత్వ యాజమాన్యంలోని ఎస్ బి ఎఫ్ సి (NBFC) లకు మంజూరు చేయబడిన మినహాయింపుల ఉపసంహరణ

**ఆర్బిఐ/2017-18/181**

DNBR (PD) CC.No.092/03.10.001/2017-18 **మే 31, 2018**

అన్ని ప్రభుత్వ ఎన్ బి ఎఫ్ సి (NBFC) లు

మాడం / సర్,

**ప్రభుత్వ యాజమాన్యంలోని ఎస్ బి ఎఫ్ సి (NBFC) లకు మంజూరు చేయబడిన మినహాయింపుల ఉపసంహరణ**

ఎన్ బి ఎఫ్ సిలు గా భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడి కంపెనీల చట్టం, 2013 (సెక్షన్ 617, కంపెనీ చట్టం, 1956) లోని సెక్షన్ 2 నిబంధన (45) లో నిర్వచించిన ప్రభుత్వ యాజమాన్య కంపెనీలు, ప్రస్తుతం క్రింద ఉదహరించిన నియంత్రణ మరియు చట్టపరమైన నిబంధనల నుండి మినహాయించబడ్డాయి :

(i) ఆర్బిఐ చట్టం, 1934, సెక్షన్లు 45-IB మరియు 45-IC.

(ii) మాస్టర్ డైరెక్షన్ - నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - వ్యవస్థాపరంగా ముఖ్యమైన డిపాజిట్ తీసుకోని కంపెనీ మరియు డిపాజిట్ కంపెనీ (రిజర్వు బ్యాంకు) దిశలు, 2016 మరియు మాస్టర్ డైరెక్షన్ - నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - వ్యవస్థాపరంగా ముఖ్యం కాని డిపాజిట్ తీసుకోని కంపెనీ (రిజర్వు బ్యాంకు) దిశలు, 2016 (ఈ దిశల యొక్క 23 వ పేరాలో ఉన్న నిబంధనలు తప్ప).

(iii) మాస్టర్ డైరెక్షన్ - నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్ పబ్లిక్ డిపాజిట్ల ఆమోదం (రిజర్వు బ్యాంకు) ఆదేశాలు, 2016 (ఈ దిశలో 36, 37 మరియు 41 వ పేరాలో ఉన్న నిబంధనలు తప్ప)

2. సమీక్షణానంతరం, ఎన్ బి ఎఫ్ సి నిబంధనలను ప్రభుత్వ ఎన్ బి ఎఫ్ సిలకు ఈ సర్క్యులర్ ***<u>అనుబంధం</u>*** లో సూచించిన కాలక్రమం విధంగా వర్తింపచేయబడుతుంది. ఇప్పటికే సమర్పించిన రోడ్ మ్యాప్ ప్రకారం ప్రూడెన్షియల్ నిబంధనలు అనుసరిస్తున్న ప్రభుత్వ ఎన్ బి ఎఫ్ సిలు, అదే విధంగా కొనసాగుతాయి.

3. ఆర్బిఐ చట్టం, 1934 నిబంధనల నుండి మినహాయింపులపై మాస్టర్ డైరెక్షన్స్-నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ-వ్యవస్థాపరంగా ముఖ్యం కాని డిపాజిట్ తీసుకోని కంపెనీ (రిజర్వు బ్యాంకు) దిశలు, 2016 మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - వ్యవస్థాపరంగా ముఖ్యం కాని డిపాజిట్ తీసుకోని మరియు డిపాజిట్ తీసుకునే కంపెనీ (రిజర్వు బ్యాంకు) దిశలు, 2016 మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ పబ్లిక్ డిపాజిట్ల ఆమోదం (రిజర్వు బ్యాంకు) ఆదేశాలు, 2016, తదనుగుణంగా నవీకరించబడినవి.

4. ఆర్బిఐ చట్టం, 1934, సెక్షన్ 45 NC క్రింద మినహాయింపు ఉపసంహారణ విడిగా జారీ చేయబడుతుంది.

మీ విధేయులు,

(మనోరంజన్ మిశ్రా)
చీఫ్ జనరల్ మేనేజర్

*అనుబంధం*

## ప్రభుత్వ ఎస్ బి ఎఫ్ సి (NBFC)ల కోసం కాలక్రమం

| నియమం | ఇతర ఎస్ బి ఎఫ్ సిల కొరకు అమలులో వున్న నిబంధనలు | ప్రభుత్వ ఎస్ బి ఎఫ్ సిల కోసం కాలక్రమం | |
|---|---|---|---|
| **ప్రూడెన్షియల్ రెగ్యులేషన్** | | | |
| ఆదాయం గుర్తింపు | సూచించినట్లుగా | మార్చ్ 31, 2019 తేదీ బ్యాలెన్స్ షీట్ | |
| ఆస్తి వర్గీకరణ | <u>ఎన్ బి ఎఫ్ సి- ఎన్ డి ఎస్ ఐ మరియు ఎన్ బి ఎఫ్ సి-డి-</u><br>90 రోజుల నియమం<br><u>ఎన్ బి ఎఫ్ సి -ఎన్ డి-</u><br>180 రోజుల నియమం | <u>ఎన్ బి ఎఫ్ సి- ఎన్ డి ఎస్ ఐ మరియు ఎన్ బి ఎఫ్ సి-డి</u><br>120 రోజులు -మార్చ్ 31, 2019<br>90 రోజులు -మార్చ్ 31, 2020<br><u>ఎన్ బి ఎఫ్ సి -ఎన్ డి</u><br>180 రోజులు -మార్చ్ 31, 2019 | |
| కేటాయింపు అవసరాలు | నిరర్థక ఆస్తుల కొరకు- ఆదేశాలలో నిర్దేశించిన విధంగా<br>ప్రామాణిక ఆస్తుల కొరకు<br><u>ఎన్ బి ఎఫ్ సి- ఎన్ డి ఎస్ ఐ మరియు</u><br><u>ఎన్ బి ఎఫ్ సి-డి</u>-40%<br><u>ఎన్ బి ఎఫ్ సి -ఎన్ డి</u>-0.25% | మార్చ్ 31, 2019 న - సూచించిన అవసరం యొక్క 100% | |
| మూలధన సంపూర్ణత ఎన్ డి ఎస్ ఐ | సి ఆర్ ఎ ఆర్ -15%<br>టయర్ I-10% | 10% (కనీసం టయర్ I-7%) | మార్చ్ 31, 2019 |

| | | | |
|---|---|---|---|
| మరియు ఎన్ బి ఎఫ్ సి-డి కి వర్తించేది | | 12% (కనీసం టయర్ I-8%) | మార్చి 31, 2020 |
| | | 13% (కనీసం టయర్ I-9%) | మార్చి 31, 2021 |
| | | 15% (కనీసం టయర్ I-10%) | మార్చి 31, 2022 |
| లివరేజ్ నిష్పత్తి | ఎన్ బి ఎఫ్ సి -ఎన్ డి లకు వర్తించేది | మార్చి 31, 2022 నాటికి కట్టుబడి ఉండాలనే ప్రణాళికను ప్రభుత్వ ఎన్ బి ఎఫ్ సి -ఎన్ డిలు తయారు చేయాలి. | |
| క్రెడిట్ / పెట్టుబడుల కేంద్రీకరణ | సూచించినట్లుగా | నిర్దిష్ట రంగాలకు సేవలను అందించే మినహాయింపు కోసం, ప్రభుత్వ కంపెనీలు భారతీయ రిజర్వు బ్యాంకును సంప్రదించవచ్చు. ఇతరులకు, మార్చి 31, 2022 బాలన్స్ షీట్ తేదీ వరకు ఉంటుంది. | |
| **ఇతరములు** | | | |
| కార్పొరేట్ పాలన మొదలైనవి | సూచించినట్లుగా | మార్చి 31, 2019 తేదీ బాలన్స్ షీట్ | |
| వ్యాపార నిబంధనల పాలన (ఫెయిర్ ప్రాక్టీస్ కోడ్) | సూచించినట్లుగా | మార్చి 31, 2019 తేదీ బాలన్స్ షీట్ | |
| **డిపాజిట్ ఆదేశాల అంగీకారం** | | | |

| | | |
|---|---|---|
| డిపాజిట్ ఆదేశాలు | ఎన్ బి ఎఫ్ సి-డి లకు సూచించినట్లుగా | • పబ్లిక్ డిపాజిట్ల ఆమోదం కోసం పెట్టుబడి గ్రేడ్ క్రెడిట్ రేటింగ్ - మార్చి 31, 2019.<br>• ఇన్వెస్ట్మెంట్ గ్రేడ్ క్రెడిట్ రేటింగ్ కలిగిన ప్రభుత్వ ఎన్ బి ఎఫ్ సి-డి దాని NOF కు 1.5 సార్లు మాత్రమే డిపాజిట్లు అంగీకరించవచ్చు. పరిమితికి అనుగుణంగా ఉండేంతవరకు వరకు, పరిమితి కంటే ఎక్కువ డిపాజిట్లు కలిగి ఉన్న ప్రభుత్వ ఎన్ బి ఎఫ్ సిలు తాజా డిపాజిట్లను సేకరించలేవు లేదా పునరుద్దరించలేవు. ఇప్పటికే ఉన్న డిపాజిట్లు పరిపక్వత వరకు అనుమతించబడతాయి.<br>• అన్ని ఇతర ఆదేశాలు మార్చి 31, 2019 నాటి బ్యాలెన్స్ షీట్ నుండి వర్తిస్తాయి. |
| **చట్టపరమైన నిబంధనలు** | | |
| సెక్షన్ 45IB | ఆస్తుల శాతం నిర్వహణ - బాకీ వున్న డిపాజిట్ల 15% | మార్చి 31, 2019 - బాకీ వున్న డిపాజిట్ల 5%<br>మార్చి 31, 2020 - బాకీ వున్న డిపాజిట్ల 10% |

| | | |
|---|---|---|
| | | మార్చి 31, 2021 - బాకీ వున్న డిపాజిట్ల 12%<br>మార్చి 31, 2022 - బాకీ వున్న డిపాజిట్ల 15% |
| సెక్షన్ 45IC | రిజర్వ్ ఫండ్ | మార్చి 31, 2019 |